www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 24 | మార్చి | 2025
పేజీలు 8

## శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



-రాములోరి కళ్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

2 లో

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం



**మంత్రి పొంగులేటి**

**ప్రజాపక్షం/భద్రాచలం :** పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని ఏఎంసి కాలనీలో అసంపూర్తిగా ఉన్న 117 ఇండ్లను రూ.7 కోట్ల 36లక్షలతో మరమ్మత్తులు చేయించి ఎంపి బలరాం నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం లబ్ధిదారులకు అందించిన ఇండ్లలో అన్ని రకాల మౌళికసదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేద కుటుంబాల వారిని గుర్తించి 2004 నుండి 2014 వరకు సుమారు 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లను

మిగతా 2లో..

## పట్టణ పేదలకు
# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

-పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన
-కార్పోరేషన్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి
-సిపిఐ నేత బాగం



**ప్రజాపక్షం/ఖమ్మం :** పట్టణాలు, నగరాల్లో నివసిస్తున్న పేదలకు జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం సంక్షోభం కారణంగా చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ పేదలు నగరం, పట్టణాల బాట పట్టారని ఆయన తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 49, 50, 51, 58 డివిజన్ల సిపిఐ సంయుక్త మహాసభ ఆదివారం స్థానిక వివిసి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. సిపిఐ పతాకాన్ని మేకల వీరమ్మ ఆవిష్కరించారు. మేకల రవికుమార్, జ్వాలా నర్సింహారావు, బోడ రమేష్ అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ పట్టణీకరణ వేగవంతమైన తర్వాత పట్టణ పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ఖమ్మంజిల్లాలో మూడింట ఒక వంతు జనాభా ఖమ్మం నగరంలోనే నివసిస్తున్నారని పెరిగిన జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరగాలని హేమంతరావు కోరారు. రోడ్లు, డ్రైనేజీలతో పాటు త్రాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనివ్వాలని

మిగతా 2లో..

## భగత్‌సింగ్ ఆశయసాధనకు
# పునరంకితమవుదాం



-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
-చైతన్యం నింపిన కాగడాల ప్రదర్శన

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** నునూగు మీసాల ప్రాయంలోనే ఉరి కంబాన్ని ముద్దాడిన భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం యువత పునరంకితం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ నిర్వహించిన కాగడాల ప్రదర్శన చైతన్యాన్ని నింపింది. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 94వ వర్ధంతిని

మిగతా 2లో..

## ప్రేమ పేరుతో మైనర్‌ని గర్భవతిని చేసిన యువకుడు

-న్యాయం చేయాలంటూ వాటర్ ట్యాంక్ ఎక్కిన బాలిక
- ఫిర్యాదును తీసుకోవటం లేదని పోలీస్‌స్టేషన్ ఎదుట బాలిక బంధువుల ఆందోళన



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** ప్రేమ పేరుతో గర్భవతి చేసి మోసం చేసిన యువకునిపై చర్యలు తీసుకోవాలని మైనర్ బాలిక వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన ఎర్రుపాలెం మండలంలోని చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని భీమవరంకు చెందిన మైనర్ బాలిక(17)ను అదే గ్రామానికి చెందిన ఓ యువకుడు(25) ప్రేమ పేరుతోవంచించి గర్భవతి చేసి మోసం

మిగతా 2లో..

## నెత్తురోడిన జాతీయ రహదారి.. ముగ్గురు మృతి





2 లో

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

(మొదటిపేజీ తరువాయి)



కట్టించిందన్నారు. ఈ పదేళ్ల కాలంలో ఇళ్లను కట్టించి అసంపూర్తిగా వదిలేయడంతో మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదల సొంతింటి కలను నెరవేరుస్తోందన్నారు. ఇందులో భాగంగా అసంపూర్తిగా ఉన్న 1.56 లక్షల ఇళ్లను పూర్తిచేసి నిజమైన లబ్ధిదారులకు అందించామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 35వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి పైలెట్ ప్రాజెక్టును తీసుకున్నామని, ఇందులో భాగంగా సిఎం రేవంత్ రెడ్డి రూ.387 కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఉగాదిలోపు ప్రతీ పేదవానికి ఇందిరమ్మ ఇంటిని ఇవ్వడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతీ పేదవానికి సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పారు. సీతారామచంద్రుని ఆశీస్సులతో ఈ నియోజకవర్గాన్ని నూటికి నూరు పాళ్లు అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళతామని చెప్పారు. అనంతరం మనుబోతుల చెరువు వద్ద ఉన్న డింపింగ్‌యార్డ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాచలం మంటే ఓ పుణ్యక్షేత్రమని, ఈ పుణ్యక్షేత్రాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఇందు కోసం దేవస్థానం, గ్రామపంచాయితీ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. పట్టణంలో ఎక్కడా చెత్తాచెదారం వేయకుండా అంతే సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని చెప్పారు. తడిచెత్త, పొడిచెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించరాదన్నారు. శ్రీరామనవమి సమీపిస్తున్నందున పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలు ఖండాంతరాలకు వ్యాపించే విధంగా ఐటిడిఏ ఆవరణలో సిద్ధం చేస్తున్న గిరిజన మ్యూజియం సర్వాంగ సుందరంగా ఉందని మంత్రి అన్నారు. పాతకాలపు వస్తువులు, ఆభరణాలు సేకరించి మ్యూజియంలో పెట్టడం అభినందనీయం అన్నారు. ఇక్కడి ఏర్పాట్లు ఎంతో సుందరంగా ఉన్నాయని, మరింత సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్‌పూల్, బోటి షికారు నిర్మించడం అభినందనీయమని, నవమి నాడు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపి బలరాం నాయక్, ఎంఎల్‌ఎ డా.తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏపిఓ రాహుల్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్, ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, సిఇఓ నాగలక్ష్మి, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ విద్యాచటందన, డిడి మణెమ్మతో పాటు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

(మొదటిపేజీ తరువాయి)



ఆయన డిమాండ్ చేశారు. పట్టణాల్లో నివసిస్తున్న ప్రజలకు నివాస స్థలం ప్రధానమైందని పట్టణ పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ భరోసా అమలు చేయాలన్నారు. నగరంలో నెలకొన్న సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమం చేపట్టాలన్నారు. ఖమ్మం నగరంలో వేలాది మందికి ప్రభుత్వ భూములు నాగార్జున సాగర్ కాలువ కట్టలపై జీవించే అవకాశాన్ని కల్పించిన పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. ప్రభుత్వ పరంగా నగరానికి దూరంగా గతంలో కాలువలపై నివసించిన వారికి నివాస స్థల అవకాశం కల్పించడంలో సిపిఐ కీలక భూమిక పోషించిందన్నారు. పోరాటాలు మాత్రమే ప్రజా సమస్యలను పరిష్కరిస్తాయని ఆయన తెలిపారు. నగరంలో పార్టీ విస్తృతి, ప్రజా పోరాటాలకు కార్యకర్తలను సన్నద్ధం చేయాలని హేమంతరావు పిలుపునిచ్చారు.ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు తాటి నిర్మల, గాదె లక్ష్మి నారాయణ, బోద వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాటాలు

**-సిపిఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్‌కు ఘన నివాళి**



ప్రజాపక్షం/ఖమ్మం : నాడు తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా భగత్‌సింగ్ పోరాడితే నేటి పాలకుల మతోన్మాదం, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ నాయకులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా స్థానిక వివిసి ఫంక్షన్ హాల్ వద్ద సిపిఐ నాయకులు భగత్‌సింగ్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని చిరుప్రాయంలోనే భగత్‌సింగ్ గడగడలాడించారని ఆయన మరణించి 94 సంవత్సరాలు గడిచినా భారతదేశ ప్రజల హృదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన పోరాటం యావత్ భారత జాతికి ప్రేరణనిచ్చిందని ఆయన త్యాగం ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసిందన్నారు. నేడు యువశక్తిని నిర్వీర్యం చేస్తూ చైతన్యం స్థానే మతం మత్తును నూరిపోస్తున్న పాలకులకు వ్యతిరేకంగా యువత పోరాడాలన్నారు. భగత్‌సింగ్ చెప్పినట్లుగా అభ్యుదయ భావాలతో అధ్యయనం చేయాలని ప్రజలను చైతన్యపర్చడమే లక్ష్యంగా యువత పని చేయాలని ఆయన కోరారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని, ఉపాధి కల్పన రంగాలు వట్టిపోతున్నాయని, యువతలో నైరాశ్యం నెలకొంటుందని ఆయన తెలిపారు. యువతను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే భగత్‌సింగ్‌కు మనమిచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీను, పగడాల మల్లేష్, యానాలి సాంబశివరెడ్డి ఉన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్‌: వర్షాకాలంలోపు చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీలో విస్తృత స్థాయిలో పర్యటించారు. ఇందులో భాగంగా గుర్రాలపాడులో కాంగ్రెస్ సీనియర్ నేత కొర్ని సీతారాములు కుమార్తెను పరామర్శించారు. అలాగే గుర్రాలపాడు నుండి కొత్తనారాయణపురం వరకు బి.టీరోడ్డు నిర్మాణంకు రూ.2కోట్ల85లక్షలతో శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి వెంకటగిరి చేరుకుని అక్కడి ఎస్‌సీ, బీసీకాలనీ నుండి ఖమ్మం,గుదిమళ్ళ జెడ్పీరోడ్డు వరకు రూ.2కోట్ల4లక్షలతో శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి గుదిమళ్ల చేరుకుని తొర్రివాగు డొంక రైస్ మిల్లు వరకు రూ.95లక్షలతో చేపట్టిన బి.టిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుదిమళ్లలోని తిరుపతమ్మ తల్లి ఆలయంలో జరుగుతున్న జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు...చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్‌బాబు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావత్ రామ్మూర్తి, భూక్య సురేష్‌నాయక్, జిల్లా యువజన నాయకుడు తమ్మినేని నవీన్, మండల కాంగ్రెస్ నాయకులు బానోత్ కిషోర్, వెంకటనారాయణ, ఆర్‌అండ్‌బి ఎస్ఇ హేమలత, ఆర్డీఓ నరసింహారావు, పంచాయతీరాజ్ ఇఇ వెంకటరెడ్డి, మునిసిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ రాంప్రసాద్, విద్యుత్‌శాఖ ఏడీ రామకృష్ణ, ఏఈ జిల్లా ప్రభాకర్‌రావు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : భక్తుల కొంగు బంగారమైన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి శ్రీరామ నవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆదివారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థాన అర్చకులు, అధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందించారు. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు లను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలు అందించారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా భద్రాచలం రాముల వారి ఆలయ అభివృద్ధికి సంబంధించి అవసరమైన భూసేకరణ, ఇతర వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, భద్రాచలం ఆలయ ఈవో రమాదేవి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# నెత్తురోడిన జాతీయ రహదారి.. ముగ్గురు మృతి

ప్రజాపక్షం/సత్తుపల్లి : సత్తుపల్లి, ఖమ్మం జాతీయ రహదారి నెత్తురోడ్డింది. ఆదివారం తెల్లవారు జామున వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామశివారులో తెల్లవారుజామున రెండు లారీలు ఢీకొని ఒకరు మృతిచెందగా గంటల వ్యవధిలోనే రెండు కిలోమీటర్ల దూరంలో గాంధీనగర్ సమీపంలో మరో రోడ్డు ప్రమాదం జరిగి తల్లి, కొడుకు మృతిచెందారు. ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన తల్లి సరస్వతి (70), కొడుకు కృష్ణ (53) బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా గాంధీనగర్ గ్రామం వద్ద వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీనితో అక్కడికక్కడే ఇద్దరు మృతిచెందారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాలను ఆసుపత్రికి తరలించి బంధువులకు సమాచారం అందించారు. జాతీయ రహదారిపై గంటల వ్యవధిలోనే రెండు ప్రమాదాల్లో ముగ్గురు మరణించడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు.

# ప్రేమ పేరుతో మైనర్‌ని గర్భవతిని చేసిన యువకుడు

(మొదటిపేజీ తరువాయి)



చేయగా ఈ విషయమై బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా ఆ ఫిర్యాదును స్థానిక ఎస్సై తీసుకోవటం లేదని బాధితురాలి బంధువులు మధిర విజయవాడ రహదారిపై ఆదివారం బైఠాయించి ఆందోళన నిర్వహించారు. పోలీసులు తనకు న్యాయం చేయడం లేదని బాలిక పోలీస్టేషన్ పక్కన ఉన్న వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నం పాల్పడగా విషయం తెలుసుకున్న బాలిక అన్న, పోలీసులు అక్కడికి చేరుకుని బాలికను కాపాడారు. అదే గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధి ఒక ఐపిఎస్, సిఐ ఉన్నతస్థాయి అధికారుల అండ ఉండటంతో స్థానిక ఎస్సై కేసు నమోదు చేయడం లేదని బాధితురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తమ ఫిర్యాదును తీసుకుని యువకునిపై కేసు నమోదు చేసి బాలికకు తగిన న్యాయం చేయాలని బాలిక బంధువులు, గ్రామస్తులు డిమాండ్ చేశారు.

# భగత్‌సింగ్ ఆశయసాధనకు పునరంకితమవుదాం

(మొదటిపేజీ తరువాయి)

పురస్కరించుకుని వారి చిత్ర పటాలకు దండి సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో బాంబువేసి మిలిటెంట్ ఉద్యమం చేసి దేశానికి స్వాతంత్య్రం తీసుకు వచ్చారన్నారు. బ్రిటిషర్లు జైలులో పెట్టి ఉరివేసే క్రమంలో క్షమాభిక్ష పెడతామన్నప్పటికీ భగత్‌సింగ్ ఒప్పుకోలేదన్నారు. తన దేశ స్వాతంత్య్రం కోసం తాను అర్పించే ప్రాణాలు రేపటి నా దేశ భవిష్యత్తుకు, యువతలో పోరాట స్ఫూర్తిని నింపేందుకు దోహదపడుతుందని ఆనందంగా ఉరికొయ్యలను ముద్దాడరన్నారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం నుంచి శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా షాబాదు నగర్, మారుతినగర్, వెంకటసాయి సుధానగర్‌లో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. యువత ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాలతో పుర వీధులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, వెంపటి రాము, బియ్యాల రాజు, కోట శ్రీనివాసరెడ్డి, పొన్నెకంటి రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, పాలేరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, అధ్యక్షులు ఉసికల రవి, గనపారపు ఉపేందర్, మిర్యాల వరుణ్‌తేజ్, బి. రాధాకృష్ణ, అక్కినపల్లి దేవయ్య, ఆర్.గోపి, మేళ్లచెరువు నరేష్, సన్ని, చింతల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ విషయంలో మాట నిలబెట్టుకోవాలి

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్**

ప్రజాపక్షం/ఖమ్మం : రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ వర్తింపజేసి రాష్ట్ర ప్రభుత్వం మాట నిలుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేసింది. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆందోళన సందర్భంగా రెండు లక్షలు పైన ఉన్న రైతులకు కూడా రుణమాఫీని వర్తింపజేస్తామని, రెండు లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందని మిగిలిన మొత్తాన్ని రైతులు బ్యాంకులకు చెల్లించాలని ప్రకటించారని మంత్రి ప్రకటన తర్వాత అనేక మంది రెండు లక్షలపైన ఉన్న మొత్తాన్ని చెల్లించారని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు లు తెలిపారు. ఇప్పుడు రెండు లక్షలు దాటిన రుణాన్ని చెల్లించమంటే ఎలా అని వారు ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది రైతులు రెండు లక్షలపైబడిన మొత్తాన్ని చెల్లించారని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేయాలని కోరారు. ఇప్పటికే రైతులు సాగు కలిసి రాక నష్టాల ఊబిలో కూరుకుని అప్పులపాలయ్యారని వారు తెలిపారు. విపక్షకు తావివ్వకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని రమేష్, గోవిందరావులు కోరారు.

# ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 94వ వర్ధంతి




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భయం ఎరుగని భారతీయులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ తెలిపారు. స్థానిక ఖమ్మం నగరంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామ కృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికెల రామకృష్ణ తో కలిసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు రావి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే స్వాతంత్ర్య ఉద్యమం వైపు ఆకర్షితులై భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం వైపు అడుగులు వేశారన్నారు. స్వాతంత్ర్య పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో 1929న పార్లమెంటుపై బాటకేశ్వరదత్‌తో పొగ బాంబులు వేసి కరపత్రాలు జల్లి విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలిచ్చారు. భగత్‌సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని ఆయన చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. భగత్‌సింగ్ మరణం తర్వాత దేశంలో విప్లవోద్యమాలు మరింత బలపడ్డాయన్నారు. భగత్‌సింగ్ స్ఫూర్తితో దేశంలో విప్లవ భావజాలం కలిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఏర్పాటుకు దోహదపడ్డాయన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లను ఆదర్శంగా తీసుకుని నేటి యువత, విద్యార్థులు విద్యా కాషాయికరణ, కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వంశీ, జిల్లా నాయకులు ప్రతాప్, గోపి, నరేష్, సాయి, ప్రవళిక, మౌనిక, ఉమామహేశ్వరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ జేఏసీ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మంరూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీని కలుపుకొని ముస్లిం మైనారిటీ(జేఏసీ) జాయింట్ యాక్షన్ కమిటీని వరంగల్‌క్రాస్‌రోడ్‌లో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షులుగా మొహమ్మద్ గౌస్ పాషా, కార్యదర్శిగా షేక్ హుస్సేన్, కోశాధికారిగా షేక్ ఖాసిం, గౌరవ అధ్యక్షులుగా మోసిన్, గౌరవ సలహాదారులుగా జబ్బర్, సహాయకార్యదర్శిగా మదర్, ఉపాధ్యక్షులుగా రషీద్, షేక్ గౌస్, అబ్దుల్‌రహీం, ఇసాక్, అబుబకర్, జాఫర్ నియమితులయ్యారు. ఇందులో భాగంగా నూతన కమిటీ సభ్యులను శాలువతో సత్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ పెద్దలు సయ్యద్‌సాదిక్‌అలీ, నజీరుద్దీన్, జావిద్, సుభాని, ఇతర జేసీ గ్రామాల ముస్లిం మైనార్టీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలి



**ప్రజాపక్షం/ మధిర :** ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు పిలుపునిచ్చారు. ఆదివారం మధిర పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజుగురు సుఖదేవ్‌లు పోరాడి అమర జీవులయ్యారన్నారు. భారత ప్రజానీకాన్ని కులాలకు, మతాలకతీతంగా ఐక్యం చేసి ముందుకు నడిపించడం భగత్‌సింగ్‌లాంటి విప్లవకారుల నుండి కమ్యూనిస్టు పార్టీ ఆదర్శాలను స్వీకరించిందని తెలిపారు. అలాగే మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజగురు సుఖదేవ్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయ స్ఫూర్తిని కొనసాగిద్దాం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** దేశం కోసం, దేశ స్వతంత్రం కోసం చిన్నతనంలోనే ఉరితాడును ముద్దాడిన విప్లవ యోధుడు యువకిశోరం భగత్ సింగ్ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని, ఆయన చూపిన మార్గం ప్రపంచానికి ఆదర్శంగా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా. మట్టా దయానంద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణలు అన్నారు. భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ విగ్రహ నిర్మాణ కమిటీ కన్వీనర్ దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో భగత్ సింగ్ విగ్రహం వద్ద, భగత్ సింగ్ వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 200 సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన బ్రిటిష్ వాళ్ళను, తరిమికొట్టి దేశానికి స్వతంత్రం కోసం తన ప్రాణాలను తృణపాయంగా అర్పించిన విప్లవ యోధుడని , నేడు దేశంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ కోసం మరో స్వతంత్ర ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, సిపిఐ టౌన్ కార్యదర్శి నిమ్మటూరు రామకృష్ణ, సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ యోబు, మహిళా సమైక్య డివిజన్ కార్యదర్శి ఎస్కే రంజాన్ బి, యువజన సమైక్య కన్వీనర్ ఎస్ కే హమీద్, కో కన్వీనర్ బి అజయ్, నరేందర్ రెడ్డి, రజక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, ఎస్ కే మైబు, వెంకటేశ్వర రావు, ఖమ్మంపాడు సత్యనారాయణ, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ మెగా డ్యాన్స్ క్యాంప్ కరపత్రాల ఆవిష్కరణ



**ప్రజాపక్షం/మధిర :** మధిర పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారుడు కళ్యాణపు నాగరాజు పవర్ యూత్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న సమ్మర్ మెగా డ్యాన్స్ క్యాంప్ కరపత్రాలను మధిర ఎస్‌హెచ్‌ఓ, ఐపిఎస్ రుత్విక్ సాయి చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో దాగిఉన్న కూచిపూడి, భరతనాట్యం, జానపదం, వెస్టన్, సృజనాత్మక నృత్య కళలను నైపుణ్యాన్ని శిక్షణ పొందేందుకు కళాసాధన నృత్య కళానికేతన్‌ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ అకాడమి కొరియోగ్రాఫర్ అండ్ ఆర్గనైజర్ కళ్యాణపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మధిర కళాకారులకు పుట్టినిల్లు : పోతినేని



**ప్రజాపక్షం/ మధిర :** మధిర కళాకారులకు పుట్టినిల్లు అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక బంజారాకాలనీ శ్రీ వెంకటేశ్వర కల్యాణ మండపం నందు సీతారామాంజనేయ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఏకపాత్రాభినయ కళా పోటీలను 3రోజుల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మధిర ప్రాంతం కళాకారులకు పుట్టినిల్లుగా అభివృద్ధి చెంది ఎన్నో రాష్ట్రాల్లో కళా ప్రదర్శనలు చేసి బహుమతులను అందుకున్నారన్నారు. పెరుగుతున్న టెక్నాలజీలో నేటి తరానికి కళా ప్రదర్శనను చేసి చరిత్రను, పౌరాణిక ఏకపాత్ర అభినయాలు ఇలా ఎన్నో కలల ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించటం అభినందనీయమని, భవిష్యత్ తరాల్లో కూడా కళాకారుల అభ్యున్నతికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని, ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించడం పాటు ఆర్థికంగా కూడా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నర్సింహారావు, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళీ, మండల కార్యదర్శి మందా సైదులు, తేలప్రోలు రాధాకృష్ణ, వడ్రాణపు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నేపల్లి శ్రీనివాస్‌ని వరించిన డాక్టరేట్




**ప్రజాపక్షం/తల్లాడ :** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ నివాసి సామాజిక కార్యకర్త, మారత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ నిర్వాహకులు ఇస్నేపల్లి శ్రీనివాస్ సేవలను గుర్తించిన తమిళనాడు పాండిచ్చేరి యునైటెడ్ నేషన్ పీస్ కౌన్సిల్ వారు డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పాండిచ్చేరి యునైటెడ్ నేషన్ ఇంటర్ నేషనల్ కౌన్సిలవారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి స్టాలిన్ తమ్ముడు దేవేందర్ చేతుల మీదుగా శ్రీనివాస్ డాక్టరేట్‌ను అందుకున్నారు. ముందు ఆ సంస్థ కరస్పాండెంట్ గోబి ఘన స్వాగతం సన్మాన సత్కారం చేసి సామాజిక కార్యకర్తల సేవలు కొనియాడారు. సామాజిక కార్యకర్తలకు మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపి కన్నన్, డాక్టర్ జేయప్రభు, రాజేంద్రన్, డాక్టర్ జి.గణేషన్, బి.అంబికా, నజారేత్ చల్లందర్‌రాయ్, కథిరివేర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ పనులను తక్షణమే ప్రారంభించాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కు ఉప మార్కెట్ గా ఉన్న జూలూరుపాడు వ్యవసాయ మార్కెట్ ను శాశ్వత మార్కెట్ గా ఏర్పాటు చేసిపనులను వెంటనే ప్రారంభం చేయాలనీ గిరిజన రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గిరిజన రైతు సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలో అధిక శాతం మంది రైతులు వ్యవసాయం పై ఆధారపడుతూ జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రధానంగా వాణిజ్య పంటలైన పత్తి, మిర్చి ని సాగుచేస్తున్నారన్నారు. జూలూరుపాడు కు పత్తి మార్కెట్ కు ప్రతిరోజూ వందలాది క్వింటాలు కొద్దీ పత్తి జూలూరుపాడు, పాల్వంచ, చంద్రుగొండ, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, సుజాత నగర్, ఏన్కూర్, లాంటి సుదూర ప్రాంతాల నుండి రైతులు పత్తిని తీసుకొచ్చి అమ్ముకోవడం జరుగుతుందని, రైతులకు అన్ని రకాలుగా ఉపయోగం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఈ మార్కెట్ లో వందల మంది హమాలీ కూలీలు, చదువుకున్న నిరుద్యోగ యువత కు గుమస్తా లుగా ఉపాధి దొరుకుతుందని అన్నారు. రైతులకు పంటలు అమ్ముకున్న తరువాత నగదు రూపంలో, డబ్బులను తీసుకొని వెళుతున్నారని దూర ప్రాంతాలకు వెళ్ళాలి అంటే వ్యయ ప్రయాసలతో కుడుకొని ఉన్నదని దీని వల్ల ఖర్చు లు పెరిగే అవకాశం ఉన్నదని అన్నారు. కాబట్టి రైతులకు అన్ని రకాలుగా ఉపయోగ కరంగా ఉన్న ఈ మార్కెట్ ను వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపిపనులు వెంటనే ప్రారంభం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు సంఘ ఏఐయుకేఎస్ రాష్ట్ర నాయకులు బానోత్ ధర్మ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ లకావత్ నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు కేశవ్ నాయక్, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధు. జూలూరుపాడు మండల అధ్యక్షులు భూక్యా రవి నాయక్, ఉపాధ్యక్షులు శివ నాయక్, ఆదివాసీ నాయకులు ఇర్పా రాకేష్, బొర్రా భాగ్య రాజు, ఉపేందర్ రావు, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ ఆశయాలను సాధిద్దాం



**ప్రజాపక్షం/సుజాతనగర్:** అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) సుజాత నగర్ మండల సమితి మండల అధ్యక్షులు అజ్మీర పవన్ కళ్యాణ్, కార్యదర్శి భూక్య రాజేష్ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 94 వ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సుజాతనగర్ మండల కేంద్రంలోని రజబ్ అలీ భవన్‌లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, వారు చేసిన త్యాగాలను స్మరించుకొని,నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యువజన సమైక్య నాయకులు తేజవత్ మోహన్, బానోత్ పవన్, మూడ్ ప్రవీణ్, భూక్య చక్రవర్తి, భూక్య పవన్ కళ్యాణ్, మూడ్ హరిబాబు, లావుద్యా రాహుల్, భూక్య గణేష్, అజ్మీరా సురేష్, బానోత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దేవ్లికి నివాళులర్పించిన బాగం



**ప్రజాపక్షం/కారేపల్లి:** సింగరేణి మండలం భాగ్యనగర్ తండా సిపిఐ సీనియర్ నాయకులు ఇస్లావత్ బావసింగ్ తల్లి ఇస్లావత్ దేవ్లి పెద్ద కర్మకు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంత్ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా దేవ్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి సురేష్, సిపిఐ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు ఏవురి లతా, మంగు, కౌల్య, హేర్సింగ్, బాలాజీ, జుంకిలర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



**ప్రజాపక్షం/కారేపల్లి:** ముస్లిం నిరుపేదలకు రంజాన్ పండగకు కావలసిన నిత్యావసర వస్తువుల సామాగ్రిని బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు షేక్ గౌసుద్దీన్ ఆదివారం పంపిణీ చేశారు. కారేపల్లి మండల కేంద్రంలో గల గౌస్ నివాసంలో 152 పేద ముస్లిం కుటుంబాలకు విశ్రాంతి ఉపాధ్యాయుడు, ముస్లిం కుల పెద్ద మహమ్మద్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాబు సాహెబ్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన ఈ రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు కఠిన ఉపవాస దీక్ష ఆచరించి అల్లాహ్ కృపకు పాత్రులవుతారన్నారు. క్రమ శిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని అన్నారు. ముస్లింలు అతిపవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వారు అనేక దైవకార్యాలు చేస్తారని, ప్రతి రోజూ ఐదు సార్లు ప్రత్యేక ప్రార్థనలు జరుపుతారని, ఈ నెలలోనే అల్లా దైవదూత ద్వారా ఖురాను ఆకాశం నుండి పంపించారని ముస్లిల నమ్మకమని వివరించారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపు మాపుతూ మానవాళికి హితాన్ని భోదించే పండుగ రంజాన్ అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు చాంద్ మియా, ఉద్యమకారుడు సోమందుల నాగరాజు, ఖలిలుల్లా ఖాన్, సద్దాం, ఫిరోజ్, ముస్తఫా, మోసిన్, హజార్, అబ్దుల్ వాహెబ్, షేక్ ఆసిఫ్, టోహీన్, తదితరులు పాల్గొన్నారు.

## నూకలకు మాజీ మంత్రి సాంబాని పరామర్శ



**ప్రజాపక్షం/పాల్వంచ :** పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు మాతృమూర్తి వీరరాఘవమ్మ ఇటీవల కన్నుమూసిన నేపధ్యంలో ఆదివారం మాజీ మంత్రి సాంబాని చంద్రశేఖర్ పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రంగారావుతో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## యాచకులకు బిర్యానీ ప్యాకెట్లు అందజేత



**ప్రజాపక్షం/పాల్వంచ :** ఈ నెల 27వ తేదీన గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ పుట్టిన రోజు సందర్భంగా చేపట్టిన వారోత్సవాల్లో భాగంగా పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ పరిధిలో ఉన్న యాచకులకు బిర్యానీ ప్యాకెట్లు అందించారు. ఈ సందర్భంగా ఖాసీం మాట్లాడుతూ..రామ్ చరణ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకొని నిండు నూరేళ్ల ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్తాన్, ఇర్ఫాన్, సందీప్, సారయ్య, హరీష్, శ్యామ్, రుత్విక్, నాగరాజు, రవి, భాషా, సౌదు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా సలహాదారుల బోర్డు చైర్మన్ గా రేగూరి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** వాసవి క్లబ్ ఉమ్మడి జిల్లా అడ్వజరీ బోర్డు చైర్మన్ గా నేలకొండపల్లి కి చెందిన రేగూరి హనుమంతరావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ సేవలను ముందుంచుతానని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాలలో అందించే విధంగా కార్యచరణ ను రూపొందిస్తున్నానని తెలిపారు. తనకు సేవా చేసేందుకు అవకాశం ఇచ్చిన వాసవి క్లబ్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. రేగూరి హనుమంతరావు నియామకం పట్ల పలువురు వాసవి క్లబ్స్ ప్రతినిధులు హర్షం ప్రకటించారు.

# అసమానతలు లేని సమాజమే సిపిఐ లక్ష్యం

**-సమాజంలో అందరు సమానం**
**-స్థానిక సంస్థల గెలుపే లక్ష్యంగా పని చేయాలి**
**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** అసమానతలు లేని సమాజమే సిపిఐ లక్ష్యమని, సమాజంలో అందరు సమానమే మతాలతో రాజకీయాలు చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. ఆదివారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరెడ్ల రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సిపిఐ పార్టీ పుట్టి వంద సంవత్సరాలు అవుతుందని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల గుండెల్లో ఉందని అన్నారు. పేద ప్రజల కోసం పుట్టిన పార్టీ పేద ప్రజలు ఉన్నంత వరకు ఉంటుందన్నారు. భారతదేశ పోరాట వీరులని తయారు చేసింది కమ్యూనిస్టు పార్టీ అని, నాటి స్వాతంత్ర పోరాటం నుండి తెలంగాణ సాయుధ పోరాటం, తెలంగాణ రాష్ట్ర పోరాటం నిత్యం పోరాటం చేసుకుంటూనే పోరాటాల ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ కమిటీలు వేసుకోవాలని, ఏప్రిల్ 1 నుండి 15 వరకు అన్ని గ్రామ కమిటీలు పూర్తి చేసి మండల మహాసభ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సారి మండల మహాసభ మర్కోడు గ్రామంలో పెట్టాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానియేల్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు వజ్జ పగడలయ్య, కొమరం హనుమంతరావు, మాజీ కోఆప్షన్ సభ్యులు రహీం, ఏఐటియూసి మండల కార్యదర్శి కుంట సహాదేవ్, మండల నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శివ, సురేందర్, సూర్యనారాయణ, నర్సింహారావు, కాంతారావు, సతీష్, శివ, ఏఐవైఎఫ్ నాయకులు ప్రశాంత్, గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికవర్గానికి అన్యాయం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**-ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి శింగు**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** కార్మిక చట్టాల్లో మార్పు చేసి కార్మికవర్గానికి ప్రధాని మోడీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి సింగు నర్సింహారావు అన్నారు. ఆదివారం బూర్గంపాడులో ఫిమాకెం వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర పూర్వం నుండి బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాటం చేసి స్వాతంత్ర అనంతరం ప్రభుత్వంతో పోరాడి కార్మికుల హక్కుల చట్టాలు సాధించుకున్నామని తెలిపారు. కానీ ప్రస్తుతం మోడీ ప్రభుత్వం44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్పు చేసి పెట్టుబడి దారులకు మేలు చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. లేబర్ కోడ్‌లను మార్పు చేసి 8గంటల పనిని 12గంటలకు మార్పులు చేస్తున్నారని, పర్మినెంట్ జాబ్స్ లేకుండా అవుట్ సోర్సింగ్ పనులు, కనీస వేతనం లేకుండా యాజమాన్యంకి నచ్చిన జీతం ఇచ్చేలా చట్టాలను, అదే విధంగా గ్రాడ్యూటీ, పెన్షన్ లేకుండా చేయడం చేస్తూ, వెట్టి చాకిరీకి శ్రీకారం చేస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో కార్మికుల హక్కులు లేకుండా ప్రశ్నించే హక్కులు లేకుండా చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో కార్మికులు మోడీ ప్రభుత్వం విధానాలకి వ్యతిరేకంగా ఉద్యమాలు చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాదారి వెంకటేశ్వరరావు, నాయకులు వెల్పుల మల్లికార్జున్, బర్ల వెంకటేశ్వర్లు, గద్దం వెంకటేశ్వర్లు, సుధాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. వివిధ కాలేజీల్లో చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల విద్యార్థులు 103 మంది ఈ మోడల్ పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. డాక్టర్ బివిన్ఆర్ ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించగా, మారుమూల ప్రాంత విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించడం ఎంతో సంతోషంగా ఉందదని విద్యార్థుల తల్లిదండ్రులు డాక్టర్ బిఆర్ఎస్‌ను ఎంతగానో కొనియాడారు. ఈమోడల్ పరీక్షకు అధిక సంఖ్యలో బైపిసి గ్రూప్ విద్యార్థినులు హాజరయ్యారు. ఈసందర్భంగా బ్రిలియంట్ బిఎన్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ మోడల్ పరీక్షలు నిర్వహించామన్నారు. ఎంసెట్ పరీక్ష రాసే గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో మరింత పట్టు సాధించేలా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంకా ఎంసెట్ కోచింగ్ తీసుకోవాలనుకునే విద్యార్థులకు బ్రిలియంట్ ఎంసెట్ కోచింగ్ వారు ఎంసెట్ క్రాష్ కోర్స్ నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మీరంతా డాక్టర్లు, ఇంజనీర్లు అయి తమ దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ ఎంసెట్ మోడల్ పరీక్ష ఫలితాలను ఈనెల మార్చ్ 26వ తేదీన తెలియజేస్తామని బిఎన్ఆర్ తెలిపారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అంతర్గత పోస్టుల భర్తీకి రాత పరీక్షలు



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న చార్జ్ హ్యాండ్మె కానికల్ ,టిఎస్ గ్రేడ్‌సి వెల్డర్ ట్రైనీ, కేటగిరీI పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు. హ్యాండ్మెకానికల్ ,టిఎస్ గ్రేడ్‌సి 20 ఖాళీలకుగాను అర్హులయిన 56 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 50 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వెల్డర్ ట్రైనీ , కేటగిరీI 14 ఖాళీలకు గాను అర్హులయిన "32" మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 31 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. పరీక్షను జిఎం ఈఎం విజిలెన్స్ కే.ప్రసాద రావు జిఎం పర్సనల్ ఈఈ, సిఎస్ఆర్ ఆర్‌సి బెనెడిట్ నికోలస్ గార్లు పర్యవేక్షించి, పరీక్ష మెరిట్ పై ఆధార పడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డు ద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ జిఎం ఈఎం విజిలెన్స్ కే.ప్రసాద రావు, జిఎంపర్సనల్ ఈఈ, సిఎస్ఆర్ ఆర్‌సి బెనెడిట్ నికోలస్, డిజిఎం పర్సనల్ పి.వేణు గోపాల రావు, ఎస్‌ఓటు జిఎం సెక్యూరిటీ జె.వేణు మాధవ్, పర్సనల్ మేనేజర్ లు కే.ప్రకాశ రావు, బి.సమ్మయ్య, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్ ఎండి.గౌసుద్దీన్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిన్నారులపై తల్లిదండ్రులు ఫోకస్ పెట్టాల్సిందే..?

**-తల్లిదండ్రులు,పెద్దలు ఒక కంట కనిపెట్టాల్సిందే..!**
**-స్మార్ట్ ఫోన్లకు పిల్లలను దూరంగా ఉంచాలి**
**-పిల్లల జ్ఞానం, వికాసం, పురోగతి, అభివృద్ధిపై ప్రభావం**



**ప్రజాపక్షం/కరకగూడెం:** స్మార్ట్ యుగంలో చిన్నారులు మొబైల్ రక్కసికి బందీలయ్యారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని ఆనందపడాలో!? స్మార్ట్ ఫోన్ ఆకర్షణకు బాల్యం బంధికానా అయిందని బాధపడాలో!? తెలియని పరిస్థితిలో నేటి సమాజం తీరని చెప్పాలి. తాతయ్య, నానమ్మ, అమ్మమ్మల దగ్గర చందమామ కథలు వినేదెవరు!? ఆరు బయట ఆకాశాన్ని నక్షత్రాలను చూస్తూ మాట్లాడేదెవరు!? రబ్బరు బాల్ క్రికెట్, కోతి కొమ్మచ్చ, ఉయ్యాల జంపాల ఆటలాడే పిల్లలెక్కడ!? అనే అంశాలతో పాటుగా సెల్‌ఫోన్ కోరల్లో చిక్కుకున్న చిన్నారులు, స్మార్ట్ ఫోన్‌కు ఆకర్షితులై బాల్య స్మృతులకు దూరమవుతున్న, పిల్లలను మొబైల్‌కు దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకతపై ప్రజాపక్షం అందిస్తున్న ప్రత్యేక కథనం... స్వచ్ఛమైన వాతావరణంలో ఆటలు ఆడుకో ఏషియల్ వాతావరణంలో చిక్కుకుంది. బాల్యం వ్యవస్థకే పెను ప్రమాదం పొంచి ఉంది అని చెప్పేలా స్మార్ట్ ఫోన్ పెనుభూతం బాల్యాన్ని కబలించివేస్తుంది. ఒకప్పుడు పదిమంది పిల్లలు ఆడుకునే ఆటలు ప్రస్తుతం ఎక్కడ కనబడటం లేదనే చెప్పాలి. ఏ ఇంట్లో చూసినా ప్రతి చిన్నారి చేతిలో ఒక స్మార్ట్ ఫోన్ భూతమే ఉంది. పిల్లలకు సమయం దొరికిందా!? ఫోన్తోనే గడిపేస్తున్నారు. చిన్నారుల కేరింతల ఎక్కడ!? పిల్లల ఆటపాటలతో సందడి చేసే ఆటలెక్కడ!? అనే ప్రశ్నలు ప్రశ్న సమాజంలో కనుమరుగవుతున్నాయని చెప్పాలి. పిల్లల ఆటలకు వేదికలైన బడులు,గుడులు, వాగులు, వంకలు, చెట్లు నీడలు వంటివి ప్రస్తుతం చిన్నారుల రాక కోసం ఎదురు చూస్తున్నాయని చెప్పాలి. వీటన్నిటిని కనుమరుగ య్యేలా సెల్ ఫోన్ భూతం పిల్లల జీవితాల్లోకిప్రవేశించింది. పిల్లలకు తెలియకుండానే తన గుప్పిట్లో ఉంచుకునేలా సెల్ ఫోన్ ఆపరేటింగ్ ఉందని చెప్పాలి. పిల్లల గారాబం కోసం పెద్దలు ముద్దు చేసిన వైనమే ఈనాడు సెల్ ఫోన్ ప్రమాదానికి పొంచి ఉన్న చిరునామా అని చెప్పవచ్చు. సెల్ ఫోన్ వాడకం విషయంలో చిన్నారుల తల్లిదండ్రులు, పెద్దలు ఎంత మొత్తు కున్నా ప్రస్తుతం పిల్లలు వినే పరిస్థితిలో లేరనే చెప్పాలి. చిన్నారులు గంటల కొలది సెల్ ఫోన్‌తోనే సావాసం చేస్తు న్నారు. ఈ ప్రభావంతో పిల్లల వికాసం, జ్ఞానం, పెరుగుదల, అభివృద్ధి అంశాలకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పాలి. తల్లిదండ్రులు, పెద్దలు ఖచ్చితంగా పిల్లలు మొబైల్ వాడకంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందనే చెప్పాలి. మొబైల్ వాడకంతో పిల్లలకు ఎంతవరకు పని ఉందో అంతవరకు మాత్రమే ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని చెప్పాలి. మొబైల్ వాడకంపై మూడు సంవత్సరాల పిల్లలు కూడా ఆకర్షితులవుతున్నారంటే మొబైల్ దుష్ఫలితాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు పిల్లలను మొబైల్ వాడకం దూరంగా ఉంచాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నప్పుడే పిల్లల అభివృద్ధికి మనం దారి చూపిన మార్గదర్శకులం అవుతాం అని చెప్పవచ్చు. మొబైల్ వాడకంకు దూరంగా ఉం డేలా అమ్మమ్మ, తాతయ్య, నానమ్మ చెప్పే కథలకు పిల్లలు దగ్గరయ్యేలా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రకృతి ప్రసాదించిన వరాల పై, పర్యావరణ, అడవులు, స్వచ్ఛమైన వాతావరణం అంశాలపై పిల్లలకు గైడ్ చేయాల్సిన అవసరం ఉందనే చెప్పాలి. మన చిన్నతనంలో ఆడిన ఆట లు కోతి కొమ్మచ్చా, వంగుడు దూకుడు, చిల్లపెంకులు ఆట, డింకు మూతల, చింత గింజల, గోలీల ఆటలు, వీరి వీరి గుమ్మడి పండు వం టి తరహా ఆటలను మళ్లీ పిల్లలకు పరిచయం చేయాల్సిన అవసరం ఎం తైనా ఉందని చెప్పవచ్చు. ఏది ఏమైనా సెల్‌ఫోన్ వాడకం వలన చిన్నారులకు జరిగే ప్రయోజనాల కంటే దుష్ఫలితాలే ఎక్కువ అని చెప్పవచ్చు. ప్రతి తల్లిదండ్రులు కూడా పాత రోజులు రావాలని కోరుకుంటున్నారు అంటే పిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వకుండా కథలు లేదా చదివించాలి.

# అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయండి

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్యకి మొరపెట్టుకున్న రాజపేట, విఠల్ రావు నగర్ గ్రామాల ప్రజలు**





**ప్రజాపక్షం/మణుగూరు:** రాజపేట, విఠల్ రావు నగర్ గ్రామాల ప్రజలు సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కారం కు కృషి చేయాలని మణుగూరు ఓసి విస్తరణలో భాగంగా ఇప్పటికే విఠల్‌రావు నగర్ పక్కన ఒక కిలోమీటర్ దూరంలోనే ఓసి విస్తరణ బొగ్గు తీస్తుడడంతో రాజపేట పక్కనుండి కూడా ఆనుకొని బొగ్గు విస్తరణ తీయడం వలన అక్కడ ఉన్నటువంటి మా రెండు గ్రామాల ప్రజల పరిస్థితి అధ్వానంగా ఉందని, సింగరేణి బొగ్గు బ్లాస్టింగ్ కి ఇండ్లు అదిరి, బీటలు వారి ఉన్నాయని ,దుమ్ము ధూళి డస్ట్ ఇండ్ల మీద పడి, ఇంట్లో ఉండే పరిస్థితి లేకుండా పోయిందని, గతంలో కూడా మణుగూరు ఓసి సింగరేణి కొరకు మల్లెపల్లి, ఎగ్గడిగూడెం, పద్మగూడం ప్రాంతాల్లో ప్రజలు సింగరేణి కొరకు నివాసముంటున్నఇండ్లు, భూములు సర్వం కోల్పోయిన వారికి సింగరేణి అధికారులు పూర్తిస్థాయిలో ప్యాకేజీ లో న్యాయం చేయకపోగా, మమల్ని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆదివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్యకి దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడు మళ్లీ ఓసి విస్తరణలో భాగంగా ఈ రెండు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, డస్ట్ వలన తమ ఆరోగ్యాలు పూర్తిగా నాశనం అవుతున్నాయని, ప్రతిరోజు రాజపేట మీద నుంచి వందల వాహనాలు ప్రయాణం చేస్తున్నాయని, కనీసం నీటి స్ప్రే కూడా చేయడం లేదని, రాజపేట, విఠల్ రావు నగర్ గ్రామాలను వదిలేసి. బొగ్గు పక్కనుండి తీయడం ప్రారంభిస్తే మా గ్రామాల ప్రజల ప్రజల పరిస్థితి ఏమిటని, కావున తమరు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం చేయాలని వారు తమ ఆవేదన వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యల సుధాకర్, మాజీ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, కార్యవర్గ సభ్యులు జక్కుల రాజబాబు, రావుల రాములు, అయితన బోయిన వెంకన్న, దండగల బాబు, నాంపల్లి రామచంద్ర హాజరు కాగా, రెండు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సండ్ర



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని ఎన్.టి.ఆర్ కాలని, రాజీవ్ నగర్ కాలనీ లలోని మసీద్‌లలో ఆదివారం సత్తుపల్లి మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర వెంకటవీరయ్య ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రతి ఏడాది రంజాన్ మాసాని పురస్కరించుకొని సండ్ర ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం ఆనవాయితీగా వస్తుంది. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఎన్.టి.ఆర్, రాజీవ్ నగర్ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వటంతో పాటు స్వయంగా పాల్గొని, ముస్లిం సోదరులకు వడ్డించారు. ఈ సందర్భంగా సండ్ర మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్ష చేసి సాయంత్రం వేళలో ఉపవాసం విడిచే ఇఫ్తార్ ఏర్పాటు చేసే అవకాశం ఆ భగవంతుడు తనకు ఇచ్చినందుకు అల్లాహ్ కు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరికీ అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. సండ్ర వెంట కొత్తూరు ఉమామహేశ్వరరావు, మల్లూరు అంకమరాజు, చాంద్ పాషా, అద్దంకి అనిల్, అయూబ్ పాషా, అజార్, అబ్దుల్లా, పర్వతనేని వేణు, రఘు, బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు రఫీ, వల్లభనేని పవన్, గాదె సురేష్, జమే మసీద్ సదర్ నయాబ్ రసూల్, న్యాయవాది పాషా, సలీం మాస్టారు, మిద్దె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియా ఎర్ర మందారం కనుసన్నలో జరుగుతుందా..?

**స్థానిక తహశీల్దార్, పోలీస్ యంత్రాంగం ఏమి చేస్తున్నట్లు..?**
**జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతరేనా..?**
**పత్రికల్లో వరుస కథనాలు వస్తున్నప్పటికీ కదలని యంత్రాంగం**



**ప్రజాపక్షం/కరకగూడెం:** మండలంలో పీసా, వాల్టా చట్టంపై అనేకమంది ఆదివాసి నాయకులు మాట్లాడుతూనే ఉంటారు. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపులు యధేచ్ఛగా జరుగుతుంటే ఎవరికి కనిపించడం లేదా..? పీసా, వాల్టా చట్టాన్ని కనుమరుగు చేస్తున్నది ఎవరు..? ఈ చట్టాలను కాపాడాల్సిన బాధ్యత ఎవరిది..? గిరిజనేతరులకు మద్దతుగా సహాయ సహకారాలు అందిస్తున్న గిరిజన నేతలు ఎవరు..? రాజకీయ అండదండలతో గిరిజనుల కోసం పోరాటాలు చేస్తున్న నాయకులను నయానో భయాన్నో మచ్చిక చేసుకొని వారి యొక్క బలహీనతలను తెలుసుకొని వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వారి స్వాధీనంలోకి తీసుకొని ఏజెన్సీ ప్రాంతంలో వడ్డీ వ్యాపారాలు చేస్తూనే, అక్రమ వ్యాపారాలు చేస్తూ ప్రభుత్వానికి గండి కొడుతూ, అక్రమ సంపాదనలు ''మూడు పూలు ఆరు కాయలు''గా కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## స్ఫూర్తితో ఉద్యమిద్దాం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** సిపిఎం పార్టీ కార్యాలయంలో అయ్యన్నపాలెం శాఖ కార్యదర్శి చల్లపల్లి రాజా అధ్యక్షతన స్వాతంత్ర సమరయోధులు భగత్‌సింగ్ వర్ధంతి, సిపిఎం మాజీ కార్యదర్శి కామ్రేడ్ హరికిషన్ సింగ్ సూర్జిత్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ మండల కన్వీనర్ పెద్దిని వేణు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశం కోసం తృణప్రాయంగా ఉరి కంభం ఎక్కిన విప్లవ వీరుడుగా కామ్రేడ్ భగత్‌సింగ్ అని వారి ఆశయాలు నేటి యువత పూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. మాజీ సిపిఎం జాతీయ కార్యదర్శి హరికిషన్ సింగ్ సూర్జిత్ ఎమర్జెన్సీ కాలంలో క్రమశిక్షణతో అనేక ఒత్తిడులు ఉన్నప్పటికీ పార్టీని సంస్థగతంగా నిర్మించారని అన్నారు. చివరి శ్వాస వరకు పార్టీ సిద్ధాంతం కోసం పాటుపడ్డారని వారు అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు విప్పర్ల, పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, రామడుగు వెంకటాచారి, పార్టీ సభ్యులు కంభంపాటి కాంతారావు, నరసింహారావు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ సంఘం మండల నూతన కమిటి ఎన్నిక



**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ఆదివారం శెట్టిబలిజ సంఘం సభ్యుల సమావేశం కొత్తగూడెం పట్టణంలోని సంఘం ఆఫీసు నందు నిర్వహించారు. కొత్తగూడెం పట్టణ మండల పరిధిలోని తొమ్మిది వార్డులలోనీ శెట్టిబలిజ కులస్తులు సంఘ నిర్మాణం సభ్యుల యోగక్షేమాలపై సమావేశం నిర్వహించారు. సమావేశానికి కడలి లేడిబాబు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటి ఎన్నుకోన్నారు. అధ్యక్షులుగా సప్పిడి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా మొల్లేటి రాము, కోశాధికారిగా దొంగ వెంకటరమణ, గౌరవ అధ్యక్షులుగా గుత్తుల సాగర్ ఎన్నిక అయినారు. దీనికి శెట్టిబలిజ సంఘం పెద్దలు అధిక సంఖ్యలో హాజరైనారు. కులం ను బిసి జాబితా నుండి తెలంగాణ ఏర్పడిన నాటి నుండి తెలంగాణ శెట్టిబలిజ కులం ను బిసి లో నుండి తొలగించారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం శెట్టిబలిజ కులంను బిసి జాబితాలో చేర్చాలని వారు అన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం ఉద్యమాలు చేపట్టాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** కార్మికుల సంక్షేమం కోసం కార్మిక ఉద్యమాలు చేపట్టనున్నట్లు భవన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఎస్.కె. యాకోబ్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల కు 50 ఏళ్లు దాటిన కార్మికులకు షరతు లేకుండా రూ.5 వేల ఫించన్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను క్లియర్ చేయాలని కోరారు. భవిష్యత్ లో కార్మికుల కోసం మరిన్ని ఉద్యమాలు చేపట్టక తప్పదని అన్నారు. ఈ నెల 25 న మహబూబునగర్ లో జరిగే సంఘం మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పి.పిచ్చయ్య, పెద్దపాక వెంకన్న, నెవిలి శ్రీనివాసరావు, రాజపుత్ర జనార్ధన్ సింగ్, దాసరి వీరబాబు, చట్టు శ్రీను, వెంకటేష్, అక్బర్, రవి పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలి

- మతోన్మాదుల నుండి దేశాన్ని రక్షించుకుందాం : ముత్యాల
- సీపీఐ ఆధ్వర్యంలో
ఘనంగా భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజు గురు 94వ వర్థంతి






ప్రజాపక్షం / పాల్వంచ : బ్రిటిష్ పరాయి పాలకుల భారతమాత విముక్తి కోసం నూనూగు మీసాలతో ఉరికయ్యని ముద్దాడిన షాహిద్ భగత్ సింగ్‌కు భారతరత్న అవార్డును ప్రకటించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజు గురు లు 94వ వర్ధింతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ఈ దేశ ప్రజలను, యువత తను ఏకం చేసి స్వాతంత్ర సంగ్రామాన్ని ముందుకు తీసుకొని వెళ్ల టంలో కీలక పాత్ర పోషించిన భగత్‌సింగ్ కు భారతరత్న అవార్డు ప్రక టించకుండా పాలకులు ఆయన పోరాట పటమును అవమానిస్తున్నారని అన్నారు. భారతదేశం ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వ దేశంగా మారిందన్నారు. దేశ స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి ప్రాణాలను సైతం అర్పించిన వీర కిశోరాలు షాహిద్ భగ త్‌సింగ్, సుకుదేవ్, రాజు గురు స్ఫూర్తిగా ఈ దేశంలో లౌకిక వ్యవస్థను కాపాడుకోవడం కోసం, మతోన్మాదుల నుంచి దేశాన్ని రక్షించుకునేం దుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని కోరారు. అమరుల ఆశయాలు ముందుకు తీసుకువెళుతూ వారు కలలు కన్న దేశాన్ని నిర్మించినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరావు, వర్మ అజిత్, మన్నెం వెంకన్న, చెరుకూరి శేఖర్, మాజీ ఎంపీటీసీ వీర మోహ న్‌రావు, గుండాల సుజన్, బీవీ సత్యనారాయణ, శ్రీను, మల్లికార్జున్, వీరన్న, నాగయ్య, ఎస్‌కె లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..

దేశ స్వాతంత్రం కోసం ఆంగ్లేయులు దేశ ప్రజల సంపద దోచుకోవడం, హక్కులు, స్వేచ్ఛను హరించడాన్ని, దోపిడి ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ దేశ ప్రజల ప్రజాస్వామిక హక్కులు, స్వేచ్ఛ కోసం పోరాడిన షాహిద్ భగత్ సింగ్ గొప్ప విప్లవకారుడు అని, ఆయన ఒక విప్లవ ప్రవాహం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి వర్మ అజిత్ అన్నారు. ఆదివారం పాల్వంచ ఆశ్రమ పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అజిత్ మాట్లాడుతూ..భారతదేశానికి స్వేచ్ఛ వాయువులు యువకిశోరాలు అయినా భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల వర్ధింతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. నవ సమాజ స్థాపనకు అమరులు చూపిన బాటలో విద్యార్థులు, యువత పయనించినప్పుడే భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లకు నిజమైన నివాళులు అర్పించిన వారవుతామని, వారి ఆశయాల సాధనకు, హక్కుల సాధనకు విద్యార్థి యువజనులు మరో దేశ స్వాతంత్ర లాంటి పోరాటానికి సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల సుజన్, పాషా, నాయకులు ప్రవీణ్, కుమార్, మహేష్, వినోద్, నిఖిల్, గణేష్, నితిన్, సాయి, విశాలు, రాజు, తేజ, సంతోష్, కళ్యాణ్, నవీన్, వసంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



ప్రజాపక్షం/కామేపల్లి: పేద ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కన కయ్య అన్నారు. ఆదివారం మండ లంలోని పాత లింగాల గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మా ణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలోని హైస్కూ ల్‌లో సైన్స్ ల్యాబ్ భవనాన్ని ప్రారంభించారు. రామకృష్ణాపురం గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలో కమ్యూనిటీ టాయిలెట్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వివిధ గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా అమలు చేస్తు దని తెలిపారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగా లలో గత బిఆర్ఎస్ పెద్దలు దివాళ తీయించారని ఆరోపించారు. చేసిన తప్పులను ఒప్పుకోకుండా ఇందిరమ్మ ప్రభుత్వంపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని వాటిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొ న్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజలు తమకు ఏ సమస్య ఉన్న ప్రభుత్వానికే నేరుగా చెప్పుకోవచ్చని అన్నారు.

-పలు గ్రామాల్లో శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేసిన ఎంఎల్‌ఏ కోరం

**నష్టపరిహారం చెల్లించాలని రైతుల వినతి...**

సీతారామ ప్రాజెక్ట్‌లో భూమి కోల్పోతున్న నిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎంఎల్‌ఏ కోరం కనకయ్యకు నిర్వాసిత రైతులు వినతి పత్రం అందించారు. రైతుల దీన పరిస్థితిని సిపిఎం నేతలు దుగ్గి కృష్ణ ఎంఎల్‌ఏకు వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్, పత్తే అహ్మద్, తోటకూరి శివయ్య, మద్దినేని రమేష్, కామేపల్లి సొసైటీ వైస్ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాషాసింగ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ రెడ్డి, లకావత్ సునీత లక్ష్మీ నారాయణ,మాజీ ఎంపీపీ సరిరామ్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డి సత్యనారాయణ, ఆర్ గోపిరెడ్డి, నరసింహనాయక్, డి రామకృష్ణ, అనురాధ, డి వేణు, తహసీ ల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తారా దేవీ, ఏపీవో శ్రీరాణి, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులను ఖండించిన ఏఐటియుసి




ప్రజాపక్షం/సత్తుపల్లి: జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ సహాయంతో ముందస్తుగా అరెస్టులు చేయించడాన్ని ఏ.ఐ.టి.యూ.సి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ ఖండించారు. ఆదివారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో అరెస్టైన మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కలుసుకుని, సంఘీబావం తెలిపారు నిమ్మ టూరి రామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, ఇప్పటికే గత 14 నెలలుగా కోడిగుడ్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావా ల్సిన 9 ,10 తరగతుల మెనూ చార్జీలు ఇప్పటికీ రాలేదని, 2023 సంవ త్సరంలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యాహ్నం భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం పెంచుతామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యూ.సి సత్తుపల్లి మండల అధ్యక్షులు తెలగా రపు రామారావు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నాయకురాలు కొత్తపల్లి జరీనా, ధరావత్ శ్రీలక్ష్మి, తెలగారపు కనకదుర్గ, నిమ్మటూరి కృష్ణవేణి, గుంటూరు విజయలక్ష్మి, కృష్ణమ్మ, కంటెపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన





ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : ఖమ్మం నియోజక వర్గంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఆదివారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామం లో మాజీ సర్పంచ్ మెంటం రామారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన తేనేటి విందుకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హాజరయ్యారు. మాజీ వైస్ సర్పంచ్ వెంకటేశ్వర్లు మనవరాలి వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మండల ఉపాధ్యక్షులు తాతా వెంకటేశ్వర్లు ఇంట్లో జరిగే కార్యక్రమానికి అజయ్‌కుమార్ హాజరయ్యారు. అనంతరం గణేశ్వరం గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు దుంప రవి ఇంట్లో జరిగే వేడుకకు హాజరయ్యారు. ఖమ్మం శ్రీనగర్ కాలనీ నందు శివాయిగూడెం మాజీ సర్పంచ్ చెరుకూరి ప్రదీప్ ఇంట్లో జరిగిన వేడుకలో అజయ్‌కుమార్ పాల్గొన్నారు. టేకులపల్లిలో చిలకల వెంకటనర్సయ్య, తంగెళ్ల ఉపేందర్ ఇంట్లో జరిగిన వేడుకల్లో అజయ్‌కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, టేకులపల్లి సొసైటీ ఛైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరునాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, పగడాల నాగరాజు, మాజీ సర్పంచులు హరిప్రసాద్, మెంటం రామారావు, నాయకులు పిన్ని కోటేశ్వరరావు, కొంటెముక్కుల వెంకటే శ్వర్లు, దొంగల తిరుపతిరావు, సింహాద్రి, తుమ్మలపల్లి మోహన్‌రావు, యాసా రామారావు, సంగయ్య, హన్మంతరావు, ఎల్లబాబు, గోవర్ధన్, అశోక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

-పోలీస్, డాక్టర్స్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్
-ప్రారంభించిన సిపి సునీల్ దత్



ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ : పని ఒత్తిడిని అధిగమించి మానసిక ఉల్లాసం పొందేం దుకు క్రీడలు దోహదపడతాయని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఆదివారం రఘునాథపాలెం మండల పరిధి లోని వేపకుంట్ల గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పోట్లపల్లి నాగరాజు ఆధ్వ ర్యంలో ఎస్ఎస్ అకాడమీ సారధ్యంలో పోలీసులు, డాక్టర్ల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. దీనిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. పోలీస్ టీమ్‌లో సునీల్ దత్ బ్యాటింగ్, బౌలింగ్ చేసి ఆకట్టుకున్నారు. మ్యాచ్ పూర్తయ్యేంత వరకు గ్రౌండ్‌లోనే ఉన్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లా డుతూ విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడితో ఉండే పోలీసులు, వైద్యులకు ఆటవిడుపుగా ఇలాంటి ఫ్రెండ్లీ మ్యాచ్‌లు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం, స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. పలువురు పోలీసులు, వైద్యులు సరదాగా ఆడుతూ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు ప్రసాదరావు, నరేష్‌కుమార్ , ఏసిపి రాజి రెడ్డి, సైబర్ క్రైమ్ ఫణికుమార్, సిఐలు ఉస్మాన్ షరీఫ్, భానుప్రకాష్, శ్రీహరి, రామకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ సాగర్, ప్రవీణ్‌కుమార్, ప్రముఖ వైద్యులు అసాధారణ్, కూరపాటి ప్రదీప్, మేదరమెట్ల అనిల్, సురేష్, రవి, ముష్కంత్, కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పోలీస్ జట్టుపై డాక్టర్స్ జట్టు విజయం సాధించింది.

# జోరుగా సిండికేట్ దందా

-1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు
-అధికారుల కలుసన్నల్లోనే సిండికేట్ వ్యాపారం



ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : కొత్తగూడెం పట్టణంలో సిండికేట్ దందా జోరుగా సాగుతోంది. రే రెక్కాడితే గాని డొక్కాడని బీద బడుగు ప్రజలు రోజంతా కష్టపడి సాయంకాల సమయంలో సేదతీర టకు మద్యాన్ని సేవిస్తూ ఉంటారు. ఇదే అదునుగా చేసుకొని మందుబా బుల జేబులకు చిల్లు పెడుతున్న మద్యం వ్యాపారులు, కొత్తగూడెం చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, లాంటి ప్రాంతాలు 1/70 చట్టంలో ఉన్నప్పటికీని మద్యం వ్యాపారులు తమ దందాను యథేచ్ఛగా సాగి స్తున్నారు. మద్యం సిండికేట్ మొదలైన నాటినుండి నేటి వరకు తానే ఏక చత్రాధిపత్యం న్ని సాగిస్తూ తనకెవరు ఎదురులేరంటూ విచ్చలవిడి గా మద్యం అధిక రేట్లకు అమ్ముతున్నారు. వైన్స్, బార్, షాపుల నందు దొరికే మద్యాన్ని బెల్ట్ షాపుల నందు ఒక క్వార్టర్ బాటిల్ కు 20 నుంచి 40 రూపాయలు అధికంగా వసూళ్లు చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణంలో జరిగే ఈ సిండికేట్ దందా ద్వారా ఒక రోజుకు సుమారుగా కొన్ని లక్షల రూపాయల డబ్బును దండుకుం టున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది మద్యం తాగి అనారోగ్య పాలవుతున్న, చావు బ్రతు కుల మధ్య కొట్టుమిట్టాడుతున్న అవేవీ పట్టినట్లుగా వ్యవహరిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ల వ్యాపారులు తమ ఏజెంట్లను నిలుపుకొని వారి ద్వారా బెల్టు షాపులను ఏర్పాటు చేసి మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ శాఖ కనుసన్నల్లోనే జరుగుతుండడం గమ నార్హం. సిండికేట్ వ్యాపారం చేస్తున్న బడా బాబులను ప్రశ్నిస్తున్న వారిని బెదిరింపులకు గురి చేస్తూ ఉన్న సంఘటనలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని సిండికేట్ వ్యాపారాన్ని నిలుపుదల చేయాలని పట్టణ ప్రజల మాటగా ఉంది.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** భగత్‌సింగ్ స్ఫూర్తితో యవత ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ తెలిపారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల 94వ వర్ధంతిని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం నల్లమల గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నానబాల రామకృష్ణ మాట్లాడుతూ భగత్‌సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన భగత్‌సింగ్ , రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లను యువత స్ఫూర్తిగా తీసుకుని ఉద్యమించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చినటువంటి హామీలను త్వరగా అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీ అయిన ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి నాలుగువేలు ఇవ్వాలన్నారు. దేశంలో జాతీయవాదమంటే దేశ సంపదను అంబానీ, అదానీలకు అప్పజెప్పడమేనా అంటూ ప్రధాని మోడీని రామకృష్ణ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. యువతకు రెండు కోట్ల ఉద్యోగాలు, పేదల ఖాతాల్లో రూ. 15లక్షలు జమ వంటి హామీలను అమలు చేయలేదన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని దీనిపై యువత పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, భూక్యా రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షులు కటుకూరి సతీష్‌రెడ్డి, గనపారపు ఉపేందర్, ఉసికల రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకంగా రోడ్లు వేస్తే మరమ్మతులు చేయించాల్సిందే..

**-ఇల్లందు మున్సిపాలిటీ చరిత్రలోనే ప్రప్రథమం**
**-డీఈ మురళికి ప్రజల ప్రశంసలు**

**ప్రజాపక్షం/ఇల్లందు:** ప్రభుత్వ అధికారులు ప్రజల ఇబ్బందులు తొలిగించేవారే అనేది మాటలతో కాదు చేతలతోనే నిరూపించారు డీఈ మురళి. నేటి రోజుల్లో ఏదైనా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసే రహదారులు నిర్మాణాల్లో పలువురు కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్ముక్కై రహదారుల నిర్మాణాలు నాసిరకంగా చేయడం సర్వసాధారణమైన విషయం. అలాంటిది నేటి రోజుల్లో నిజాయితీగా నిబద్ధతతో రహదారుల నిర్మాణంలో అవకతవకలకు తావులేకుండా ఇల్లందు డీఈ కొంబత్తిని మురళి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కాంట్రాక్టర్ నాసిరకంగా రోడ్డు నిర్మాణం చేపడితే చాలు ఉపేక్షకుండా రోడ్డు నిర్ణీత కాలం కంటే ముందే కంకరతేలి రహదారి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు జరిగితే చాలు మళ్లీ సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి రహదారి మరమ్మత్తులు చేయించి మరీ ప్రజల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేస్తారు డీఈ మురళి. 2020సంవత్సరంలో సోని కన్స్‌ట్రక్షన్స్ కాంట్రాక్టర్ పట్టణంలోని 18వ వార్డులో ఎల్లన్న మైదానం నుంచి దర్గా వరకు రూ.20లక్షలతో రహదారి నిర్మాణం చేపట్టారు. ఆ రహదారి మూడు మాసాలకే కంకరతేలి మూన్నాళ్ల ముచ్చట కావడంతో స్థానికులు పురపాలక కార్యాలయంలో సదరు కాంట్రాక్టర్‌పై ఫిర్యాధు చేయడంతో విషయం తెలవడంతో డీఈ కాంట్రాక్టర్‌ను పిలిపించి మరీ మరమ్మతులు చేయించారు. ఈ కాంట్రాక్టరే పట్టణంలో రూ.3కోట్ల పనులను వివిధ వార్డుల్లో చేయడం గమనార్హం. ఇదే



కాంట్రాక్టర్‌కు సంబంధిత ఎఫ్.ఎస్.డి.,ఈ.ఎం.డి.లు 10% డబ్బులు రావాల్సివుండగా.. ఏ అధికారి అయినా వీటికి సంబంధిత బిల్లులు కాంట్రాక్టర్ చేసిన పనులు బాగున్నాయా..లేదా అని పరిశీలించకుండానే ఎప్ఎస్‌డి7%, ఈఎండి2% మంజూరు చేస్తారు. కానీ ఇల్లందు పురపాలకం డీఈ మురళి సదరు కాంట్రాక్టర్‌ను ఎల్లన్న మైదానందర్గా రహదారి మరమ్మతులు చేస్తేనే నిధులు మంజూరు చేస్తానని చెప్పడంతో చేసేదేమీలేక కాంట్రాక్టర్ రహదారిని నిర్మించడం మునుపెన్నడూ ఇల్లందు పురపాలకం చరిత్రలో జరగలేదని పట్టణ ప్రజలు డీఈ మురళిని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఏది ఏమైనా ఈ పరిణామం నేపథ్యంలో అధికారులందరూ డీఈ మురళి స్ఫూర్తితో ముందుకు సాగాలనే అభిప్రాయం మాత్రం అవగతమవుతోంది అనడంలో అతిశయోక్తి లేదు.

# తెలుగు వర్శిటీకి పేరు మార్పు పునరాలోచన చేయాలి



**ప్రజాపక్షం/మణుగూరు:** తెలుగు వర్శిటీకి పేరు మార్పు పునరాలోచన చేయాలని, ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీయవద్దని, తెలుగు వర్శిటీకి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని ఆర్యవైశ్య సంఘం మణుగూరు మండల, పట్టణ నాయకులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శాసనసభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ (సవరణ) బిల్లు 2025ను ప్రవేశపెట్టి అమోదించడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు తొలగించొద్దని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరికాదు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కావాలని నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహానీయుడని, ఆయన పేరు తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పేరు మార్పుపై రాష్ట్ర సర్కారు పునరాలోచన చేయాలని కోరారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు పేరును మార్పును ఖండిస్తున్నామని, ప్రభుత్వం పునరాలోచన చేయకుంటే అర్యవైశ్య మహాసభ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు దశల వారి పోరాటాలకు సన్నద్ధం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బండారు నరసింహారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిట్టలూరి రమేష్ బాబు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి శ్యామ్, చిట్టూరి శేషుబాబు, సముద్రాల కృష్ణమూర్తి, దోసపాటి ధర్మయ్య, దింటకుర్తి బ్రహ్మయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు చిత్తలూరి ఉమ, చిట్టూరి నాగరత్న మణి, కొత్త ఇందుమతి, కొత్తగుండ్ల రామచంద్రరావు, కడవెండి విశ్వనాథ్ గుప్తా, సాయి, సుగ్గల ఇందుమతి తదితర నాయకులు పాల్గొన్నారు.

# డిఎలు, పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి




**ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ :** ఆదివారం ఎస్‌టియు భవన్ కొత్తగూడెం జిల్ల ఆఫీస్ లో జరిగిన జిల్లా కార్యవర్గ సమా వేశలో ఎస్.టి.యు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు బి.చందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయు లకు బకాయి పడిన ఐదు డి.ఎ.లను, జులై 2023 నుండి అమలు చేయాల్సిన పీఆర్సీని అడగొద్దని, అవి కావాలంటే నెలనెలా జీతాలే ఇవ్వలేమని ప్రభుత్వం ప్రకటించటం సరికాదు అని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని వారికి న్యాయంగా రావాల్సిన బకాయిలను వారు దాచుకున్న సొమ్మును వారికి తిరిగి చెల్లించాలని మాత్రమే అడుగుతున్నారని అధ్యక్షు డు తెలిపారు. కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో నిర్దిష్ట గడువుతో పలు సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది అన్నారు. ఆర్థిక, ఆర్థికేతర అనే తేడా లేకుండా ఉపాధ్యాయ, ఉద్యోగుల రిటైర్మెంట్ అయిన ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం లేదని. ఉపాధ్యాయులలో నెలకొన్న అసంతృప్తి తీవ్రమై పోరాటానికి దారితీసే అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఐదు డిఏ లను, పీఆర్‌సి, పెండింగ్ బిల్లులను, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను వెంటనే చెల్లించాలని స్టేట్ టీచర్స్ ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి సుబ్బారావు, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించాలి

**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉరితాడుతో ఊయ్యాల ఊగిన భారతదేశ విప్లవ వీరుడు భగత్‌సింగ్ పేరు లేకుండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్ర లేదని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ నాయకులు రావి శివరామకృష్ణ పేర్కొన్నారు. భగత్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం పాత సిపిఐ కార్యాలయం నుండి గిరిప్రసాద్ విగ్రహం వరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ నవతరానికి భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లు ధైర్యానికి ప్రతీక అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వారి అమరత్వం స్ఫూర్తినిచ్చిందన్నారు. విద్యార్థి దశ నుంచే భారత స్వాతంత్రోద్యం వైపు ఆకర్షితులై స్వాతంత్ర సంగ్రామం వైపు అడుగులు వేశారన్నారు. 1929లో భారత పార్లమెంటుపై బాటకేశ్వరదత్తు తో పొగ బాంబులు వేసి కరపత్రాలు వెదజల్లి విప్లవం వర్థిల్లాలి , ఇంక్విలాబ్ జిందాబాద్ అని భగత్‌సింగ్ నినదించారన్నారు. దేశంలో యువత, విద్యార్థుల పాత్ర ప్రత్యేకమైందని భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ లను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు సాగించాలన్నారు. భగత్‌సింగ్‌కు భారతరత్న ప్రకటించి ఆయన జీవితాన్ని, విప్లవ పోరాటాలను పాఠ్యాంశాలుగా మార్చాలని శివరామకృష్ణ డిమాండ్ చేశారు. మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్న నేటి యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో సమసమాజ స్థాపన కోసం పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మ ణ్, రాష్ట్ర సమితి సభ్యులు లోకేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగులమీరా, శివనాయక్, వంశీ, మనోజ్, హరికృష్ణ, పవన్, ఉస్మాన్, శ్రీకాంత్, సుభాష్, మహేష్, ధోనీ, అజయ్, గౌతమ్, ప్రతాప్, శిరీష, స్వాతి, సుకన్య, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# మూడు జిల్లాల వ్యవసాయ పరిశోదనా సలహా సమావేశాలు

**ప్రజాపక్షం/వైరా :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, మెదక్ జిల్లాలకు సంబందించిన వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘం సమావేశం ఈనెల 24, 25 తేదీలలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా నందు శిక్షణా కేంద్రంలో నిర్వహించబడుతుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సలహాసవంఘం సబ్యులుగా ఉన్న అభుద్యయ రైతులు పాల్గొంటారని తెలిపారు. వ్యవసాయ పరిశోధన, విస్తరణ విభాగాలలో చేపట్టిన 202425 కు సంబందించిన కార్యక్రమ వివరాలు 202526 రానున్న సంవత్సరానికి సంబందించి వానాకాలం, యాసంగి ఎండాకాలం పంటలలో చేపట్టాల్సిన పరిశోధన విస్తరణ ప్రత్యామ్నాయ ప్రణాళికల గురించి కూలంకషంగా చర్చించి విస్తరణ పరిశోధనా ప్రణాళికలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

# భగత్ సింగ్ స్ఫూరితో ఉద్యమించాలి

**- రావులపల్లి రవి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** భగత్‌సింగ్ అసమాన పోరాటం, స్పందించే తత్వాన్ని అంతా అలవాటు చేసుకుని అదే స్ఫూరితో ముందుకు సాగాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సభ ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సీనియర్ నాయకులు మారెడ్డి శివాజీ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాతూ భారత స్వతంత్ర సంగ్రామంలో బ్రిటీష్ వారి పోకడలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి నిలిచిన మహోన్నత యువకిషోరం భగత్ సింగ్ అన్నారు. వారు చేస్తున్న అరాచకాలు, అన్యాయాలను ఎదురొడ్డి తుపాకీ గొట్టంతోనే న్యాయం సాధ్యమని భావించి సాయుధ పోరాటానికి ఆనాడే ఆయన శ్రీకారం చుట్టారని అన్నారు. ఆయన పోరాటం నేటి యువతకు ఎంతో ఆదర్శమని, అనేక మంది విప్లవకారులకు భగత్‌సింగ్ అజ్ఞాత గురువని చెప్పారు. అన్యాయాలపై పోరాడే తత్వం, అక్రమాలను ప్రశ్నించే గుణం ఉన్న సింగ్ అనతి కాలంలోనే తన సహచరులతో పాటు ఉరికంబం ఎక్కారని, ఆ నాడు కూడా ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ ఉరికొయ్యవద్దకు నడుచుకుంటూ వెళ్లారని చెప్పారు. నేటి యువత భగత్‌సింగ్ విప్లవస్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌విఎస్ నాయుడు, మహేష్, రాజ, కంభంమెట్టు శ్రీనివాస్, సత్తినీడు సాయిరాం, బానోత్ మహేష్, సాయిశివ, కుమారి, ఉమాదేవి పాల్గొన్నారు

# భగత్‌సింగ్ త్యాగఫలమే స్వాతంత్ర్యం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా**



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భగత్‌సింగ్ త్యాగఫలమే స్వాతంత్ర సమర శంఖారావానికి నాంది పలికిందని సమరయోధుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించిందని దాని ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని భగత్‌సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకుని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత చిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో రాజ్‌గురు సుఖదేవ్‌లతో కలిసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన వీరు యోధుడు భగత్‌సింగ్ అని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానియేట్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, కొమరం హనుమంతరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం, ఏఐటియూసి మండల కార్యదర్శి కుంట సహాదేవ్, మండల నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శివ, సురేందర్, సూర్యనారాయణ, నర్సింహారావు, కాంతారావు, సతీష్, శివ, ఏఐవైఎఫ్ నాయకులు ప్రశాంత్, గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



**సిపిఐలో పలువురి చేరిక...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు ప్రాంతానికి చెందిన తాళ్లపల్లి రమేష్, కొమరం బాబు, బొమ్మల శంకరయ్య, బొమ్మల నారాయణ సిపిఐ తీర్థం పుచ్చుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలు తీర్చేది కమ్యూనిస్టు పార్టీ అని, ఈ ప్రాంతంలో ఏ కష్టం వచ్చినా కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని అందువల్లనే కమ్యూనిస్టు పార్టీలో చేరామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరమ ఇమ్మానియేట్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు నరెడ్ల రాంబాబు, వజ్జ పగడయ్య, కొమరం హనుమంతరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం, ఏఐటియూసి మండల కార్యదర్శి కుంట సహాదేవ్, మండల నాయకులు మల్లేష్, వెంకటేశ్వర్లు, లక్ష్మి, శివ, సురేందర్, సూర్యనారాయణ, నర్సింహారావు, కాంతారావు, సతీష్, శివ, ఏఐవైఎఫ్ నాయకులు ప్రశాంత్, గణేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భగత్‌సింగ్ స్ఫూర్తితో మతోన్మాదంపై పోరాడుదాం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్**





**ప్రజాపక్షం/వైరా :** దేశస్వాతంత్ర్యంకోసం బ్రిటీష్ సామ్రాజ్యవాదులపై తిరుగుబాటు చేసి 23 ఏళ్ల అతి పిన్న వయస్సులో ఉరికొయ్యను ముద్దాడిన భగత్‌సింగ్ ఆశయస్ఫూర్తితో మతాలమధ్య విద్వేషాలు రెచ్చగొట్టి మతోన్మాదంతో దేశాన్ని పరిపాలిస్తున్న మతోన్మాద బిజేపిపై పోరాడుదామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సిపిఎం వైరా డివిజన్ కమిటి ఆధ్వర్యంలో ఆదివారం భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురుల 94వ వర్ధంతి సందర్భంగా వైరా పట్టణంలో భారీఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన స్థానిక రింగ్‌రోడ్డు వద్ద జరిగిన సభలో వారు ప్రసంగించారు. దేశమాత విముక్తి కోసం విజయమో వీరమరణమో అంటు స్వాతంత్ర్య ఉద్యమంలో రాజీలేని పోరాటం చేసిన వారికి నిజమైన నివాళులర్పిద్దామని అన్నారు. వారి ఆశయాలను సాధించేందుకు రాజీలేని పోరాటాలు చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొణిజర్ల వైరా మండలాల కార్యదర్శులు చెరుకుమల్లి కుటుంబరావు, బాణాల శ్రీనివాసరావు, డివిజన్ నాయకులు మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, పారుపల్లి కృష్ణారావు, తూము సుధాకర్, గుడిమెట్ల రజిత, మాగంటి తిరుమలరావు, దొడ్డపునేని కృష్ణార్జున్‌రావు, బోయినపల్లి శ్రీనివాసరావు, కొంగర సుధాకర్, చింతనిప్పు నరసింహారావు, అనుమోలు రామారావు, గుడిమెట్ల మోహన్‌రావు, హరి వెంకటేశ్వరరావు, మల్లెంపాటి రామారావు, బాజోజు రమణ, కిలారు శ్రీనివాసరావు, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, కష్టజీవులు, కార్మికులు, కర్షకుల పార్టీ సిపిఐ

**- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి**



**ప్రజాపక్షం/భద్రాచలం :** సిపిఐ పేదలు, కర్షకులు, కష్టజీవుల పార్టీ అని సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్రజెండా అని, దీనికి ఎన్నటికీ ఎదురులేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం చర్ల మండల పరిధిలోని సుబ్బంపేట పంచాయితీ క్రాంతిపురం సిపిఐ గ్రామశాఖ మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అనునిత్యం సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికి, ఒక వర్గానికి పరిమితమైంది కాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రతిష్ట కోసం శక్తి వంతన లేకుండా కృషి చేయాలన్నారు. పోడు సాగు చేసుకునే వారందరికీ పట్టాలు అందించి రైతు భరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. వలస ఆదివాసీల పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ఎస్టి కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని, ఐటిడిఏ ద్వారా గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రతీ పంచాయితీలో సిపిఐ తరుపున ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రణాలికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 25 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా సబ్కా ఎర్రయ్య, సహాయ కార్యదర్శిగా ఎలకం రామయ్య, సోడి సమ్మయ్య, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి సభ్యులు చల్లా లక్ష్మీనారాయణ, వెంకటేష్, రామకృష్ణ, రాము, లక్ష్మి సమ్మక్క, రామక్క, శ్రీను తదితరులున్నారు.

## మూడ్రోజుల్లో మాడవీధుల స్థల సేకరణ ప్రక్రియ పూర్తి కావాలి




**ప్రజాపక్షం/భద్రాచలం :** భద్రాచలం రామాలయం చుట్టూ ఏర్పాటు చేయతలపెట్టిన మాఢవీధుల స్థల సేకరణ ప్రక్రియ మూడ్రోజుల్లోగా పూర్తి చేయాలని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయ సమావేశ మందిరంలో శ్రీరామనవమి, పట్టాభిషేకం ఏర్పాట్లపై ఆయన ఎంపి బలరాంనాయక్‌తో కలిసి అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీరామనవమికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని, మాఢ వీధుల విస్తరణ పనులను ఆయన చేతుల మీదుగా ప్రారంభిస్తారని చెప్పారు. శ్రీరామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున మంచినీరు, మజ్జిక ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మద్యం షాపులు ఆ రెండు రోజుల పాటు మూతవేయాలని, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడి ఏపిఓ రాహుల్, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, ఆర్డిఓ దామోదర్ రావుతో పాటు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశం మహా మేధావిని కోల్పోయింది..




**ప్రజాపక్షం/కారేపల్లి:** భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారత దేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహా మేధావిని దేశం కోల్పోయిందని పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వీ, పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంగులోతు అజయ్ అన్నారు. ఆదివారం సింగరేణి మండలం గాంధీనగర్ నందు పిడిఎస్‌యూ, పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భగత్‌సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈసందర్భంగా భగత్‌సింగ్ చిత్రపటానికి పూలామల వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని అన్నారు. నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, పివైఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాకేష్, నాయకులు దేవా, నరేందర్, ఈసాల జంపన్న, వినోదు, తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ ఆశయాలను సాధించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్వాతంత్ర్య సమర యోధుడు షాహిద్ భగత్ సింగ్ ఆశయాలను సాధించాలని నేలకొండపల్లి సీపీఐ మండల సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు అన్నారు. భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రం లోని కర్నాటి కృష్ణయ్య నగర్ లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప యోధుడు అని తెలిపారు. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా భగత్ సింగ్ ఆశయాల కోసం ఉద్యమించాలి అన్ని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత పట్ల అవలంబిస్తున్న విధానాంపై నేటి యువతరం ఉద్యమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎచ్చెర్ల గౌరీ శంకర్, గుడిమెట్ల శ్రీనివాస్ రావు, బుడుగు మాధవరావు, గుగులోతు స్వామి, రేపాకుల సైదులు, మహేశ్వర అప్పారావు, పిట్టల వెంకన్న, సీపీఎం నాయకులు కొల్లి గోపాలరావు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే కోరం ఇఫ్తార్ విందు



**ప్రజాపక్షం/ఇల్లందు:** రంజాన్ పవిత్రమాసంలో అత్యంత నిష్టతో ఉపవాసాలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్థానిక సింగరేణి క్రీడా మైదానంలో ఆదివారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పర్వదినాన్ని చేసుకోవాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులను ముస్లిం సోదరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోత్ రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, మండల రాము, చిల్లా శ్రీనివాస్, భార్గవ్, ఎస్కే జాని, సయ్యద్ జానిపాషా తదితరులు పాల్గొన్నారు.